## మంత్రి పదవి రాకపోతే

# రాజీనామా చేస్తా

-తన పేరులోనే ఉన్న జిల్లాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్

-జిల్లాలో ఎవరికైనా ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలి-మల్ రెడ్డి రంగారెడ్డి.



సాయి సూర్య-రంగా రెడ్డి బ్యూరో:
తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో ముగిసిపోయే అంశం కాదు. అధిష్టానం తొందరగా తేల్చకపోవడంతో రోజురోజుకు ఉత్కంఠతో పాటు...ఆశావహుల నుంచి వ్యతిరేకత ఎక్కువైపోతోంది. ఐతే మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయా అంశం అయ్యాయి. పదవి రాకపోతే...రాజీనామా చేస్తానంటూ హెచ్చరించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వంలో ప్రస్తుతం నాలుగు జిల్లాల నుంచి ప్రాతినిధ్యం ఉంది. అందులో ఉమ్మడి జిల్లాల పరంగా చూస్తే... ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు, నల్గొండ జిల్లా నుంచి ఇద్దరు, కరీంనగర్ నుంచి ఇద్దరు, వరంగల్ నుంచి ఇద్దరు ఉన్నారు. మొత్తం ముఖ్యమంత్రి తో కలిపి 12 మంది ఉన్నారు. ఇంకా ఆరు బెర్తులు ఖాళీ ఉన్నాయి. ఐతే ఈ ఆరు బెర్తుల కోసం పోటీ నెలకొంది..పదవులు ఇవ్వకపోతే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తామని ఒకరు, సీఎంనే దించేస్తామని ఇంకొకరు ఇలా ఎవరికి వారు వార్నింగ్ ఇచ్చేస్తున్నారు. ఐతే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం... ఆలోచింపజేశాయి. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తాం అనడం అనే హెచ్చరిక పక్కకు పెడితే.. రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరడంలో తప్పు లేదని రాజకీయ విశ్లేషకులు, ఆ పార్టీ సీనియర్ నేతలే చెప్తున్నారు. అంతేకాదు ఉమ్మడి పది జిల్లాల నేతలకు పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వేణుగోపాల్ ను కలిసి కోరినట్టు తెలిపారు. గతంలో లేఖ కూడా రాశామని చెప్పారు. ఐతే తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడానికి సామాజిక వర్గం అడ్డొస్తే..తప్పుకుంటానని.. ఏ కులం వారికి ఇస్తారో చెప్తే.. తాను రాజీనామా చేసి.. ఆ సామాజిక వర్గం నేతను ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత తనదే అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఏదో ఒక సామాజిక వర్గానికి పదవి దక్కాలని ఆశించారు. రంగారెడ్డి జిల్లాలో నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలంటే..ఎవరో ఒకరు ఈ జిల్లా నుంచి మంత్రి ఉండాలని ఆయన అంటున్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి వ్యాఖ్యలు.. పార్టీ భవిష్యత్తును ఆలోచించి చేసినవే.. జిల్లాలో క్యాడర్, ప్రజా ప్రతినిధులను కాపాడుకోవాలంటే, వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలవాలి అంటే.. బలమైన నేతతో పాటు, మంత్రి పదవులు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఐతే సీనియర్ నేత జానారెడ్డి కూడా రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాశారు. మల్ రెడ్డి రంగా రెడ్డి వ్యాఖ్యలను పార్టీ ఎంత మేరకు పరిగణనలోకి తీసుకుంటుందో చూడాలి. ఇప్పటివరకు నేతలంతా దిల్లీలో పైరవీలు చేస్తూనే ఉన్నారు. మరి అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో చూడాలి

## లీప్స్ ఆధ్వర్యంలో భూభారత్ చట్టంపై అవగాహన

**-యూట్యూబ్ లో సునీల్ కుమార్**

యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 20):. ధరణి సమస్యలు పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతిపై యూట్యూబ్ లో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో యాచారంలో సాయంత్రం 5 గంటలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు సంవత్సరానికి కన్నా ముందు లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో యాచారం భూ పైలట్ ఎంచుకున్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు అసైన్మెంట్ భూములు, ఇనాం భూములు, కోర్టు లింకులు, అనేక భూ సమస్యలను సర్వే నిర్వహించి , కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి, భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నమే, ధరణి తీసివేసి, భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కరించేందుకు యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేస్తున్నాం. రైతులు, ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఈదురు గాలులకుకుప్పకూలిన ట్రాన్స్ఫార్మర్



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 20):. యాచారంమండలంలో ఆదివారం సాయంత్రం భారీగా ఈదురు గాలులు వీయడంతో పాటు వర్షం కురిసింది. ఈదురు గాలులకు మండల పరిధిలోని తాడిపర్తి గ్రామపంచాయతీ సమీపంలో గొల్లగూడెంలో రైతు పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ విరిగి పడింది. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేయాలని కోరారు. లేనియెడల రైతుల ఆరుగాల కష్టం చేసిన వరి పంటలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశువులకు త్రాగునీరు లేకుండా పోతుందని తెలిపారు. వెంటనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బాగు చేయాలని కోరారు

# జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ..మాల్

-హర్ష వ్యక్తం చేసిన ఎంపీడీవో నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్

-మండల అధికారులకు కృతజ్ఞతలు సెక్రటరీ రాజు

-తెలంగాణకు ఆదర్శం యాచారం మండలం

1 కోటి రూపాయలు పారితోషికం



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 20):. జాతీయ స్థాయిలో రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికయింది. ఆత్మ నిర్భార్ విభాగంలో ఎంపిక చేసినట్లు యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోటి రూపాయలు నగదు పారితోషికం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దేశంలో గ్రామ పంచాయతీలకు పనితీరుపట్టి వివిధ కేటగిరీలో ఎంపిక చేసి ఉత్తమ గ్రామపంచాయతీలుగా ప్రకటిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాచారం మండలంలో మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు, అందుకోవడం ఆయన హర్ష వ్యక్తం చేశారు. మండల అధికారులను గ్రామపంచాయతీ సెక్రటరీ రాజును, పారిశుద్ధ్య కార్మికులను ఆయన అభినందించారు. మాజీ సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు అందుకోవడం అధికారులకు, పారిశుద్ధ కార్మికులకు అభినందనలు తెలిపారు. (



## కష్టం ఫలించింది

-మండల అధికారులకు కృతజ్ఞతలు

-గ్రామ సెక్రెటరీ రాజు

-పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు

తెలంగాణ రాష్ట్రంలో యాచారం మండలంలోని మాల్ గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు రావడం ఆనందంగా ఉందని గ్రామ సెక్రెటరీ రాజు విలేకరులతో మాట్లాడారు. యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, ఎన్ ఆర్ జి ఎస్ అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని యాచారం మండలం, ఆదర్శ నిలిచిందని ఆనంద వ్యక్తం చేశారు. మాల్ గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్.. చెత్త వ్యర్థాలను లేకుండా చేసి, అవసరంలేని వస్తువులను ఆరుబయట డంపింగ్ చేయడం, నర్సరీలు,.. వందలాది మొక్కలు పెరుగుదలకు ఉత్పత్తి, తోటల పెంపకం, వ్యవసాయ రైతులకు బావి బోర్లు దగ్గర చెట్లు నాటడం జరిగింది.
లిశాంటేజర్.. బ్యాక్టీరియా వైరస్ రాకుండా దోమలు, ఈగలు, శాంటేజర్ తో శుభ్రం చేయడం, పారిశుద్ధ్యం... గ్రామపంచాయతీలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం, మురుగు నీటిని తొలగించడం వివిధ రకాల బాధ్యతలు తీసుకొని మాల్ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవడం గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 20) : కేశంపేట్ మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన కందెన జంగమ్మ అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందింది.
విషయం తెలుసుకున్న షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ గౌడ్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఆదివారం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మీనారాయణ గౌడ్ పంపించిన ఐదువేల ఆర్థిక సహాయంతో పాటు మరో 6వేల రూపాయలను జత చేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాల్ రాజ్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ పంది రామిరెడ్డి,మాజీ ఎంపీటీసీ యాదయ్య, గోష్క నరసింహ,లాలమోని శ్రీరాములు,గోష్క ఆంజనేయులు,నాగిళ్ల బాలయ్య,కుమ్మరి యాదయ్య, చాపల జంగయ్య,లాలమోని శ్రీను,నాగిళ్ల బాలస్వామి,దాసరి నరసింహ,పోగుల మల్లేష్,దాసరి రవి,బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొనే కార్యక్రమాలు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 20): షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ 21తేది పాల్గొనే కార్యక్రమాల వివరాలు ఉదయం 9:00 కొత్తూరు పట్టణంలో 75.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రంథాలయం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 10:30 కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే శాఖా గ్రంథాలయం భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,ఓ ప్రకటనలో తెలిపారు.

## మాజీ మంత్రి డాక్టర్ పి. శంకర్ రావు 82 వ జన్మదిన శుభాకాంక్షలు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 20):
షాద్ నగర్ మాజీ మంత్రి డాక్టర్ పి. శంకర్ రావు 82 వ జన్మదినం సందర్భంగా ప్రశాంత్ హిల్స్, హైదరాబాదులోని గృహం లో కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి డాక్టర్ శంకర్ రావు తో ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్, జర్నలిస్ట్ గ్రంథాలయం ఆర్గనైజర్ దర్శన్ గౌడ్, గ్రంథాలయ డైరెక్టర్లు శివరాములుయాదవ్ ,అనిల్ యాదవ్, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పిడుగుపాటుకు పాడి ఆవు మృతి

**-రైతు సత్యనారాయణ కుటుంబ సభ్యులు కన్నీరు..**



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 20):
కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు బద్క సత్యనారాయణ కు చెందిన పాడి ఆవు పిడుగుపాటుకు గురై చనిపోయింది. ఆదివారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. మెరుపులతో పిడుగు పడడంతో వ్యవసాయ పొలం వద్ద చెట్టు కింద ఉన్న ఆవు ఒక్కసారిగా పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృత్యు వాత పడింది. ఈ మధ్యకాలంలో నే 80 వేల రూపాయలకు ఆవును కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నట్లు రైతు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.